## వాహనాల తనిఖీ.. రూ.70వేలు పట్టివేత

పోచమ్మమైదాన్, నవంబర్ 2 : వరంగల్ ఎంజీఎం సెంటర్‌లో గురువారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో రూ.70వేలను పోలీసుల పట్టుకున్నారు. వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ ఆధ్వర్యంలో మట్టెవాడ సీఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి ఎంజీఎం సెంటర్‌లో వాహనాలను తనిఖీ చేశారు. పోచమ్మమైదాన్ ప్రాంతానికి చెందిన అవినాష్ నుంచి రూ.70వేలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## పాము కాటుతో మహిళ మృతి

కాజీపేట, నవంబర్ 2 : కాజీపేట పట్టణానికి చెందిన మహిళ పాము కాటుతో మృతి చెందింది. కాజీపేట సీఐ సార్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం.. విష్ణుపురికి చెందిన బోసు సత్య (38) ఇండ్లల్లో పనులు, భర్త సాంబరాజు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. బుధవారం ఉదయం పనికి వెళ్లి వచ్చిన సత్య తమ గుడిసెలో కింద పడుకున్నది. కొద్ది సేపటి తర్వాత ఆమె ఎడమ చేతికి ఏదో కుట్టడంతో మెలకువ వచ్చింది. ఆమె పక్కన పాము కనిపించింది. ఆమె కేకలు వేయడంతో వెంటనే చుట్టుపక్కల వారు వచ్చి వైద్యం కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. సత్య దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. సోదరుడు ఎత్తరి ఎల్లస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు వివరించారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**



★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**CHANGE OF NAME**

I, **KODAM SABITHA** (New Name), previously called **KODAM SABITAA** (Old Name), and residing at H.No. 18-4-155/1, Kareemabad, Warangal District-506002, T.S, India and solemnly declare.

**WANTED**





★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**CHANGE OF NAME**

★I, **BHUKYA SAJITHA RANI** (Old Name), **W/o. DEVILAL NAIK BHUKYA,** R/o. H.No. 30-2-1122/A, TNGO's Colony, Madikonda, 506142, T.S., have Changed My Name as **BIRUDARAJ SAJITHA RANI, W/o. DEVILAL NAIK BHUKYA** (New Name).
NTW-00

★**I, BAKKI SREEDEVI, R/o. 2-2-83/14/1,** Scholars High School, Rajaji Nagar, Hanam-konda, TS. Changed My Name as **MYDAM SREEDEVI, W/o. Bakki Naveen Kumar.**
NT-320766

**BUSINESS OFFER**



★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# 'హస్తం'లో ఆరని మంటలు

- కాంగ్రెస్‌లో రగులుతున్న అసమ్మతి జ్వాల
- బరిలోనే ఉంటానని ప్రకటించిన జంగా
- పరకాలలోనూ శాంతించని ఇనగాల
- పాలకుర్తిలో సీనియర్ల గరంగరం
- వర్ధన్నపేటలో పట్టువీడని నమిండ్ల

వరంగల్, నవంబర్ 2(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్ల చిచ్చు రగులుతూనే ఉన్నది. అభ్యర్థులను ప్రకటించినప్పటి నుంచి అసమ్మతులు, అసంతృప్తులు పెరగడమే గానీ తగ్గే పరిస్థితి కనిపించడంలేదు. పార్టీ కోసం పని చేసిన వారిని పక్కనబెట్టి అప్పటికప్పుడు వచ్చిన వారిని అభ్యర్థులుగా ప్రకటించినప్పటి నుంచే కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి మొదలైంది. రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నది. కష్టపడిన నేతలకు అవకాశం రాలేదనే ఆవేదనతో పలువురు పార్టీని వీడుతున్నారు. మరికొందరు తమ దారి తాము చూసుకుంటామని చెబుతున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎన్ని బుజ్జగింపులు చేసినా టిక్కెట్ల కేటాయింపుపై అసంతృప్తి మాత్రం అట్లనే ఉంటున్నది. హస్తం పార్టీ అధిష్టానం దూతలు, రాష్ట్ర నేతలు, జాతీయ నాయకులు ఎవరు మాట్లాడినా అసమ్మతి ఇంకా తీవ్రమవుతున్నది. కాంగ్రెస్‌లో చేరగానే టిక్కెట్లు తెచ్చుకున్న నేతలకు ఇప్పుడు ఆ పార్టీలోని అందరినీ కలుపుకుని పోవడం అసాధ్యంగా మారింది. వారం రోజుల ముందు పార్టీలో చేరి అభ్యర్థులుగా మారితే తమ పరిస్థితి ఏమిటని దశాబ్దాలుగా పార్టీలో ఉంటున్న నేతలు అంటున్నారు. ఎన్నిక ప్రక్రియ మొదలైనా అకస్మాత్తుగా అభ్యర్థులుగా మారిన వారి కోసం పని చేసేది లేదని గట్టిగా చెబుతున్నారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ టిక్కెట్ల పంచాయితీ సీరియల్‌లా సాగుతున్నది. నాయిని రాజేందర్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంపై జంగా రాఘవరెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గెలుపు ప్రాతిపదికగా కాకుండా కొనుక్కున్న వారికి కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇచ్చిందని జంగా వర్గం అంటున్నది. బీఫారం ఇచ్చే వరకు ఎదురు చూస్తానని, అప్పటికీ పార్టీ నిర్ణయం మారకపోతే తన దారి తాను చూసుకుంటానని జంగా ప్రకటించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అనుచరులతో రాఘవరెడ్డి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం మార్చుకోకపోతే ఇండిపెండెంట్‌గా పోటీలో ఉంటానని రాఘవరెడ్డి చెప్పారు. కాంగ్రెస్‌లోని ముఖ్యనేతలు, కీలక కార్యకర్తలు జంగా నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్‌లో బలమైన నేతగా ఉన్న జంగా రాఘవరెడ్డితోనే ఉంటామని చెబుతున్నారు.

పరకాలలో కాంగ్రెస్ అభ్యర్థిత్వం పెద్ద రచ్చగా మారింది. కాంగ్రెస్‌లో కనీసం సభ్యత్వం లేని రేవూరి ప్రకాశ్‌రెడ్డికి టిక్కెట్ ఇవ్వడంతో పదేండ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న ఇనుగాల వెంకట్రాంరెడ్డి తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. 2018 ఎన్నికల్లోనూ ఇతర పార్టీ నుంచి వచ్చిన వారికే ఈ సీటు ఇచ్చారని, ఇప్పుడూ నాలుగు రోజుల ముందు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ టిక్కెట్ ప్రకటించారని ఇనుగాల వర్గం వాపోతున్నది. పదేండ్లుగా నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులను పక్కనబెట్టి కొత్త నేతలకు అవకాశం ఇవ్వడం సరికాదని ఇనుగాల అంటున్నారు. ఏఐసీసీ ఆదేశాలతో ప్రత్యేక ఇన్‌చార్జిలు వచ్చి మాట్లాడినా ఇనుగాల వెనక్కి తగ్గడం లేదు. కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి నిర్వహించిన సమన్వయ సమావేశానికి ఇనుగాల హాజరుకాలేదు. ఇనుగాల వర్గం మొత్తం ఇప్పుడు కాంగ్రెస్ నాయకత్వంపై ఆగ్రహంతో ఉన్నది.

వర్ధన్నపేటలోనూ కొత్తగా వచ్చిన కేఆర్ నాగరాజుకు కాంగ్రెస్ అభ్యర్థిత్వం దక్కింది. పీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నమిండ్ల శ్రీనివాస్ ఇన్నేండ్లు పార్టీ కోసం పని చేస్తున్నారు. నెల క్రితం పార్టీలో చేరిన నాగరాజుకు టిక్కెట్ ఇవ్వడంపై నమిండ్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్ధన్నపేటలో అధిక సంఖ్యలో ఉన్న మాదిగ వర్గానికి చెందిన నమిండ్లకు టిక్కెట్ ఇవ్వకపోవడంలో ఏదో మతలబు జరిగిందని అతడి అనుచరులు వ్యాఖ్యానిస్తున్నారు. కొత్తగా వచ్చిన వారికి టిక్కెట్ ఇవ్వడంపై అసంతృప్తితోనే ఉంటున్న నమిండ్ల శ్రీనివాస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నేతృత్వంలో జరిగిన సమన్వయ సమావేశానికి శ్రీనివాస్ హాజరుకాలేదు. బీఫారాలు ఇచ్చేటప్పుడు అయినా కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం మార్చుకోవాలని నమిండ్ల డిమాండ్ చేస్తున్నారు.

పాలకుర్తి నియోజకవర్గంలోనూ కొత్తగా చేరిన వారికి టిక్కెట్ ఇవ్వడంపై సీనియర్లు అసమ్మతి జెండా ఎగురవేశారు. ఈ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కనీసం సభ్యత్వం లేని వారికి టిక్కెట్ ఇచ్చింది. పార్టీ కోసం ఏండ్ల నుంచి కష్టపడుతున్న వారికి పార్టీ కనీసం పరిగణలోకి తీసుకోలేదని సీనియర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తమకు తెలియని పరిస్థితి ఉన్నదని అంటున్నారు. నియోజకవర్గంతో సంబంధం లేని, ఇతర దేశాల్లో ఉన్న వారిని అభ్యర్థిగా ప్రకటిస్తే పార్టీ పరిస్థితి ఏమిటని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకోవాలని అంటున్నారు.

జనగామ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్‌లో అసమ్మతి రగులుతున్నది. ఇక్కడ సైతం సీనియర్లను పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయేలా చేసి ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి అధిష్టానం టిక్కెట్ కేటాయించింది. కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఖరారు ఏ మాత్రం సమంజసంగా లేదని ఆ పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. సీనియర్లు అందరూ సమావేశమై కాంగ్రెస్ అభ్యర్థికి సహకరించేది లేదని అంటున్నారు.

# నేటి నుంచే నామినేషన్లు

- 10 వరకు స్వీకరణ.. 13న పరిశీలన.. 15న ఉప సంహరణ
- వరంగల్, హనుమకొండ జిల్లాల్లో సర్వం సిద్ధం
- వర్ధన్నపేట తహసీల్దార్, నర్సంపేట, పరకాల ఆర్డీవో, జీడబ్ల్యూఎంసీ, హనుమకొండ ఆర్‌వో కార్యాలయాల్లో ఏర్పాట్లు

వరంగల్ (నమస్తేతెలంగాణ)హనుమకొండ, నవంబర్ 2 : నామినేషన్ల స్వీకరణకు వరంగల్, హనుమకొండ ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆయా శాసనసభ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్‌వో) కార్యాలయం వద్ద బారికేడ్లు, పోలీసు బందోబస్తు, మీడియా పాయింట్ ఏర్పాటు చేశారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. వెంటనే పదకొండు గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. 10వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. అభ్యర్థుల నుంచి అధికారులు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. వాటిని ఈ నెల 13న పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈ నెల 15న ముగియనుంది. వర్ధన్నపేట నియోజకవర్గానికి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నర్సంపేటకు ఆర్డీవో కే కృష్ణవేణి, వరంగల్‌తూర్పు నియోజకవర్గానికి జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, హనుమకొండకు ఆర్డీవో రమేశ్, పరకాలకు ఆర్డీవో కే శ్రీనివాస్ ఆర్‌వోలుగా వ్యవహరిస్తున్నారు. వర్ధన్నపేటలోని తాసిల్దార్, నర్సంపేటలో ఆర్డీవో, జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో వరంగల్‌తూర్పు నియోజకవర్గం, హనుమకొండ రెవెన్యూ డివిజనల్, పరకాల ఆర్డీవో కార్యాలయంలో ఆర్‌వో కార్యాలయాలు పనిచేస్తున్నాయి. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి తన వెంట నలుగురితో మాత్రమే ఆర్‌వో కార్యాలయంలోకి ప్రవేశించేందుకు అనుమతి ఉంటుందని ప్రకటించారు. అభ్యర్థులు తమ నామినేషన్లను సులువుగా సమర్పించేందుకు వీలుగా ఆర్‌వో కార్యాలయాల వద్ద హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేశారు. ప్రతి ఆర్‌వో కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో బారికేడ్లను ఏర్పాటు చేశారు. శుక్రవారం నుంచి నామినేషన్ల దాఖలు ఘట్టం మొదలు కానుండడంతో గురువారం ఆర్‌వో కార్యాలయాల్లో మాక్ నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. కాగా, నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను ఆయా నియోజకవర్గం ఆర్‌వో, పోలీసు ఉన్నతాధికారులు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే హనుమకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 483 పోలింగ్ కేంద్రాలుండగా, 4,94,179 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,43,590 మంది పురుషులు, 2,50,577 మంది మహిళలు, 12 థర్డ్ జెండర్స్ ఉన్నారు. కాగా పరకాల నియోజక వర్గంలో 239 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 2,17,054 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1,06,451 మంది పురుషులు, 1,10,601 మంది మహిళలు, ఇద్దరు థర్డ్ జెండర్లు ఉన్నారు.

# నకిలీ కరెన్సీ ముఠా అరెస్టు

నయీంనగర్, నవంబర్ 2 : నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతగట్టు ఓఆర్ఆర్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా రెండు కార్లు ఆపకుండా వెళ్లారు. అనుమానం వచ్చి వెంబడించగా, కొందరు పారిపోగా మిగిలిన వారిని పట్టుకున్నారు. కారును తనిఖీ చేయగా, అందులో నోట్ల కట్టలు లభించడంతో వాటిని పరిశీలించగా కొన్ని నకిలీవి, కొన్ని అసలైనవని తేలింది. వారిని విచారించగా ములుగు ఘన్‌పూర్‌కు చెందిన పోరిక రాజ్‌కుమార్, తనకు తెలిసిన బూర శ్రీకాంత్, రాజేశ్, మంతెన కావ్య ముఠాగా ఏర్పడి నకిలీ నోట్ల వ్యాపారం చేస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా కావాలంటే నిజమైన కరెన్సీ తీసుకుని వాటికి రెండింతల నకిలీ నోట్లు ఇస్తారు. ఇలా పోరిక రాజ్‌కుమార్ గతంలో చాలాసార్లు చేసి జైలుకి కూడా వెళ్లి వచ్చినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈక్రమంలో రాజ్‌కుమార్‌కు నాందేడ్‌కు చెందిన పఠాన్, హుస్సేన్‌ను పరిచయం చేసుకుని ఎవరికైనా నకిలీ నోట్లు కావాలంటే ఇస్తానని, వచ్చిన లాభం నుంచి సగం ఇస్తానని చెప్పాడు. దీంతో పఠాన్‌కు తెలిసిన వ్యక్తులు ఓంకార్ విశ్వనాథరావు బూరే, విష్ణు కవాల్‌కు చెప్పగా, వారు నాందేడ్ నుంచి హనుమకొండకు వచ్చి రాజకుమార్‌కు రూ. రెండు లక్షలిచ్చారు. అందులో నుంచి రాజ్‌కుమార్ రూ. లక్ష పఠాన్‌కు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేశాడు. మిగిలిన వాటిలో బూర శ్రీకాంత్‌కు రూ. 10వేలు, కావ్యకు రూ. 5వేలు ఇచ్చాడు. రూ.4లక్షల నకిలీ నోట్లను ఓంకార్ విశ్వనాథరావు బూరే, విష్ణు కవాల్‌కు ఇవ్వగా, వారు హనుమకొండ దాటించేవరకు రాజ్‌కుమార్‌ను అతనితో పాటు ఉన్న వ్యక్తులను తోడు రమ్మన్నారు. రాజ్‌కుమార్, పఠాన్, ఓంకార్ విశ్వనాథరావు బూరే, విష్ణు కవాల్ కలిసి వెళ్తుండగా చింతగట్టు బ్రిడ్జి వద్ద పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ. 85,000 నిజమైన రూ. 500 నోట్లు, రూ.4లక్షల విలువైన నకిలీ 500 కరెన్సీ, 2కార్లు, 5సెల్ ఫోన్లు, నకిలీ కరెన్సీ తయారు చేసేందుకు కావాల్సిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకున్న కేయూసీ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝూ అభినందించారు.



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు